ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 18.06.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పథకం కింద 17 వ వాయిదా మొత్తం 20 వేల కోట్ల రూపాయలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వారణాసి నుంచి విడుదల చేశారు.
2. దేశవ్యాప్తంగా వేసవి కాలంలో పెరుగుతున్న డిమాండ్ ఎదుర్కొనేందుకు విద్యుత్ మంత్రిత్వ శాఖ సమగ్ర చర్యలు చేపడుతోంది.
3. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమం శ్రీనగర్ లో జరుగుతుంది.
4. ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్ పోటీలో సూపర్ ఎయిట్ మ్యాచ్ లు రేపటి నుంచి ఈనెల 25 వరకు జరుగుతాయి. భారత్ తన మొదటి మ్యాచ్ లో ఆఫ్ఘనిస్తాన్ తో తలపడుతుంది.

**PM KISAN:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 17 వ వాయిదా మొత్తాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు విడుదల చేస్తారు. వరుసగా మూడవసారి ఎన్నికైన తరువాత తన నియోజకవర్గమైన వారణాసిని తొలిసారిగా సందర్శించిన నరేంద్ర మో దీ 20 వేల కోట్ల రూపాయలను 17వ వాయిదా మొత్తంగా విడుదల చేశారు. దీనివల్ల తొమ్మిది కోట్ల 26 లక్షల మంది రైతులకు ప్రయోజనం కలుగుతుంది. ఇంతవరకు పీఎం కిసాన్ పథకం కింద 11 కోట్ల మంది అర్హత గల రైతు కుటుంబాలకు మూడు లక్షల నాలుగు వేల కోట్ల మేరకు ప్రయోజనం కలిగింది . ఈ కార్యక్రమం సందర్భంగా ప్రధానమంత్రి మహిళా స్వయం సహాయక బృందాలకు చెందిన 30 వేల మందికిపైగా మహిళలకు కృషి సఖి సర్టిఫికెట్లు ప్ర దానం చేశారు. కృషి సఖి సమ్మిళిత కార్యక్రమం కింద గ్రామీణ మహిళలను కృషి సఖిగా సాధికారులను చేసి గ్రామీణ భారతదేశ పరివర్తన కోసం కృషిచేనున్నారు. అనుబంధ విస్తరణ కార్యకర్తలుగా పని చేసేందుకు కృషి సఖీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికేషన్ ఇవ్వడం ఈ కార్యక్రమం లక్ష్యం. లఖ్ పతి దీదీ కార్యక్రమ లక్ష్యాలకు అనుగుణంగా ఈ

సర్టిఫికెట్ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ .. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 62 సంవత్సరాల తరువాత దేశంలో ఒక రాజకీయవేత్త వరుసగా మూడోసారి ఎన్నికలలో గెలిచి ప్రధానమంత్రి పదవి చేపట్టారని , ఆయన నాయకత్వంలో నూతన భారతావని ముందుకు సాగి మన దేశం అభివృద్ధిలో ఆర్థిక రంగంలో అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ .. కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమశాఖ మంత్రి శివరాజు సింగ్ చౌహాన్ ఒక బటన్ నొక్కడం ద్వారా ప్రధానమంత్రి తొమిది కోట్ల 26 లక్షల మంది రైతుల ఖాతాలోకి నేరుగా నగదు బదిలీ చేస్తారని చెప్పారు. 2019లో ప్రారంభించిన పీఎం కిసాన్ పథకం భూములు కల రైతులకు ఆర్థిక అవసరాలు తీర్చేందుకు వ్యవసాయానికి పెట్టుబడికి సహాయం అందించేందుకు ప్రారంభించారు . ఆదాయం ప్రాతిపదికగా ఈ నగదును వారికి బదిలీ చేస్తారు. ఏడాదికి 6000 ఈ సహాయాన్ని మూడు వాయిదాలలో ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ప్రత్యక్షంగా రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాలోకి దేశవ్యాప్తంగా బదిలీ చేస్తారు. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమం జమ్మూ కాశ్మీర్లోని శ్రీనగర్లో జరుగుతుందని ప్రధానమంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ తెలియజేశారు. వ్యక్తి కోసం సమాజం కోసం యో గా అని ఇతివృత్తంతో ఈ ఏడాది ఈ కార్యక్రమం జరుగుతుందని , ఎవరికి వారు యోగా సాధన చేయడంతో పాటు సమాజానికి కూడా స్ఫూర్తి కలిగించాలన్నది ఉద్దేశమని ఆయన చెప్పారు. ప్రతి వ్యక్తి జీవితంలో ప్రతి అంశంలోనూ యోగాను భాగం చేసుకోవాలన్న సందేశాన్ని యోగా దినోత్సవం కల్పిస్తుందని ఆయన అన్నారు. శ్రీనగర్లో జరిగే ప్రధాన కార్యక్రమాల్లో ప్రధానమంత్రి పాల్గొనడంతో పాటు జమ్ము కాశ్మీర్ ప్రభుత్వం కూడా జిల్లా కేంద్రాల్లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని కోటేచా తెలియజేశారు . భారత ప్రభుత్వ కార్యాలయాలని కూడా ఈసారి యోగా దినోత్సవం జరుపుకోవడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని ఆయన అన్నారు. 2015 నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని వార్షికంగా జూన్ 21 వ తేదీన దేశ విదేశాల్లో జరుపుకుంటున్నారు . అంతకుముందు 2014లో యునైటెడ్ నేషన్స్ యోగా దినోత్సవం ప్రకటించింది. యోగా దినోత్సవానికి ముందుగా ప్రధానమంత్రి నరేంద్ర మో దీ ట్విట్టర్ పై వివిధ రకాల ఆసనాలను వేసి ప్రదర్శించారు.**(NSD)**

**POWER MINSITRY:** దేశవ్యాప్తంగా వేసవికాలంలో పెరిగే విద్యుత్ డిమాండ్ తెచ్చేందుకు విద్యుత్ శాఖ సమగ్ర చర్యలు తీసుకుంటుంది . తీవ్రమైన వేసవి వేడి ఇంకా కొనసాగుతున్న ప్రాంతాల్లో సోమవారం నాడు అత్యధికంగా 89 గిగావాట్ల డిమాండ్ నమోదయిందని మంత్రిత్వ శాఖ తెలియజేస్తుంది. పొరుగు ప్రాంతాల

నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు 25 నుంచి 30% విద్యుత్తు దిగుమతి చేసుకోవడం వల్ల ఈ డిమాండ్ ను తీర్చగలిగామని మంత్రి శాఖ తెలియచేస్తుంది. విద్యుత్ వ్యవస్థలని పూర్తి అప్రమత్తతో ఉండి విద్యుత్ కోతలు జరగకుండా యాంత్రిక వైఫల్యాలు జరగకుండా జాగ్రత్తగా వహించాలని మంత్రిత్వ శాఖ సూచించింది.**(NSD)**

**NHAI-MIYAWAKI:** జాతీయ రహదారులకు పక్కన చుట్టుపక్కల మొక్కల పెంపకానికి జాతీయ రహదారుల ప్రాతికర సంస్థ అత్యవసరంగా చర్యలు చేపట్టనుంది. దేశ రాజధాని ఢిల్లీ ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో 53 ఎకరాల మేరకు భూమిని ఇందుకు గుర్తించారని మియావాకి పద్ధతిలో అక్కడ మొక్కల పెంపకం చేపడుతారని జాతీయ రహదారుల ప్రతీకార సంస్థ తెలియజేస్తుంది. ఆగస్టు మాసం చివరికల్లా ఈ మొక్కల పెంపకం పూర్తవుతుందని రోడ్డు రవాణా హైవేల మంత్రిత్వ శాఖ వెల్లడించింది మియా వాకీ మొక్కల పెంపకం అంటే ఒకే ప్రదేశం లో దట్టంగా ఎక్కువ మొక్కలు నాటే ఒక పద్ధతి. ద్వారక ఎక్స్ప్రెస్ వే ఢిల్లీ ముంబై ఎక్స్ప్రెస్ వే అంబాలా కోట్ పొట్లి కారిడార్ జాతీయ రహదారి మొదలైన ప్రదేశాల్లో స్థలాలను గుర్తించి అక్కడ ఈ మొక్కల పెంపకం చేపట్టనున్నారు. త్వరిత గతిన అడవులను మొక్కలను పెంచేందుకు పర్యావరణ పునరుద్ధరణకు జపాన్ అనుసరించే మియావాకి అనేది ఒక విశిష్టమైన పద్ధతి. తక్కువ వ్యవధిలో దట్టమైన మొక్కల పెంపకానికి చేపట్టే ఈ పద్ధతి వల్ల భూగర్భ జలాలను నిలువచేసి నీటిమట్టం పెంచేందుకు కూడా వీలు కలుగుతుంది. **(NSD)**

**PM LETTER :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ గ్రామాల్లో ప్రజలకు.. సంపూర్ణమైన ఆరోగ్యం కోసం యోగా, మిల్లెట్ల గురించి అవగాహన కల్పించే దిశగా కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామ పంచాయతీ పెద్దలను కోరారు. గ్రామ పంచాయతీ ప్రాంగాణాలో స్కూళ్లలో, అంగన్ వాడీలలో, ఆరోగ్య కేంద్రాల్లో, తదితర స్థలాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలలో ముఖ్యంగా యువతలో, ఉత్సాహం కలిగించి, ఒత్తిడి లేని జీవితానికి సహాయపడుతుందని గ్రామా ప్రధాన్ కు రాసిన లేఖలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ నివాసితులకు అభినందనలు తెలియజేస్తూ... యోగా వలన ప్రజాజీవితంలో ఎంతో సానుకూల ప్రభావం ఉంటుందని నొక్కి చెప్పారు. ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్మించేందుకు ఈ సంవత్సరం తీసుకున్న యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ శీర్షిక ప్రభుత్వ కృషికి మరింత చేయూతనిస్తుందని మోదీ అన్నారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి.. తృణధ్యానాలు సంపూర్ణమైన ఆరోగ్యం కొరకు శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది.**(NSD)**

**EXPEDITION:** కార్గిల్ యుద్ధంలో విజయం సాధించి 25 ఏళ్లయిన సందర్భంగా భారత సైన్యం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మోటార్ సైకిల్ యాత్ర ఈరోజు హైదరాబాద్ చేరుకుంది. డెల్టా ఫైవ్ బృందం చేపట్టిన ఈ దక్షిణ దేశ మోటార్ సైకిల్ యాత్ర ఈనెల 12న ధనుష్కోటిలో ప్రారంభమై తమిళనాడు , కర్ణాటక రాష్ట్రాల మీదుగా హైదరాబాద్ చేరింది. 8మంది ఆర్టిలరీ రెజిమెంట్ మోటార్ సైకిల్ రైడర్లు మొత్తం నాలుగు వేలకు పైగా కిలోమీటర్లు ప్రయాణించి ద్రాస్ లోని కార్గిల్ యుద్ధ స్మారకం వద్దకు చేరుకుంటారు. మనాలి,సార్చు, న్యోమ వంటి పర్వత ప్రాంతాల మీదుగా ఈ మోటార్ సైకిల్ యాత్ర సాగుతుంది. 28 రోజుల యాత్ర వచ్చే నెల 10వ తేదీన ద్రాస్ లో ముగుస్తుంది. సికింద్రాబాద్ బొల్లారంలోని మైత్రా స్టేడియంలో బైసన్ డివిజన్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ అఖిలేష్ కుమార్ జెండా ఊపి మోటార్ సైకిల్ రైడర్లకు స్వాగతం పలికారు.**(PN)**

]

**CM REVANTH:** ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలు - ఏటీసీలుగా మార్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ మల్లేపల్లిలోని ప్రభుత్వ ఐటీఐ వద్ద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఈ కేంద్రాలు ఆధునిక పరిశ్రమ అవసరాలకు తగిన విధంగా యువతకు శిక్షణను ఇస్తాయని, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు, ఉపాధి కల్పన తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు . రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలు కాలం చెల్లిన పాఠ్యప్రణాళికలతో నిరుపయోగంగా మారాయని, విద్యార్థులకు బోధిస్తున్న నైపుణ్యాలు 40-50 ఏళ్లనాటివని అన్నారు. సాంకేతిక నైపుణ్యాలను పెంచుకోవడం వల్ల మాత్రమే ఈ సమస్యను అధిగమించవచ్చని, దీని వల్ల ఉద్యోగ భద్రత పెరిగి, జీవన ప్రమాణం వృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి అన్నారు. తమ ప్రభుత్వం 65 ఐటీఐలను 2 వేల 324 కోట్ల రూపాయలతో ఏటీసీలుగా మార్చడం కోసం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ తో ఒప్పందం కుదుర్చుకుందని రేవంత్ రెడ్డి అన్నారు.**(PN)**

**SOMANNA:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన నిధులు ప్రధానంగా చిన్న , సన్నకారు రైతులకు ఉపయోగపడతాయని కేంద్ర జలశక్తి , రైల్వే శాఖల సహాయ మంత్రి వీ . సోమన్న అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన వర్చువల్ కార్యక్రమానికి సోమన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రపంచంలో 5వ స్థానంలో ఉన్న భారత

అర్థ వ్యవస్థను రానున్న 5 ఏళ్లలో 2వ స్థానంలో నిలిపే విధంగా ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. **(PTC)**

**MANN KI BAAT :** ఈనెల 30వ తేదీన ఆకాశవాణిలో ప్రసారం కానున్న మన్ కీ బాత్ కార్యక్రమం కోసం ప్రజలు తమ ఆలోచనలను సలహాలను తెలియజేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆహ్వానించారు. ప్రజలు వారి సలహాలను మై జీవో వి ఓపెన్ ఫోరం ద్వారా కానీ , నమో ఆప్ ద్వారా కానీ, రికార్డ్ చేసి మెసేజ్ లను టోల్ ఫ్రీ నెంబర్ 1800-11-7800 పంపవచ్చని అన్నారు. ఈ కార్యక్రమానికి ఈనెల28 వరకు సలహాలను స్వీకరిస్తారు. ప్రతి నెల రేడియోలో ప్రసారమవుతున్న ఈ కార్యక్రమం ఈ నెల 111 సంచిక కాగా, మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఇది మొదటి కార్యక్రమం. **(NSD)**

**CRICKET:** ఐసీసీ పురుషుల టి 20 ప్రపంచ కప్ పోటీలో చివరి దశకు ఎనిమిది జట్లు ఖరారయ్యాయి. నేపాల్ పై విజయం సాధించి చివరగా బంగ్లాదేశ్ సూపర్ 8 దశకు చేరుకుంది. రేపటి నుంచి ప్రారంభమయ్యే సూపర్ 8 మ్యాచులు 25వ తేదీ వరకు కొనసాగుతాయి మొదటి గ్రూప్లో భారత్ ఆస్ట్రేలియా బంగ్లాదేశ్ ఆఫ్గనిస్తాన్ జట్టు ఉండగా రెండవ గ్రూప్లో అమెరికా ఇంగ్లాండ్ వెస్టిండీస్ సౌత్ ఆఫ్రికా ఉన్నాయి మొదటి సూపర్ 8 మ్యాచ్లో అమెరికా సౌత్ ఆఫ్రికా రేపు తలపడతాయి మొదటి మ్యాచ్లో జూన్ 20వ తేదీన భారత్ ఆఫ్ఘనిస్తాన్తో ఆడనుంది అన్ని మ్యాచ్ లు కూడా వెస్టిండీస్ వేదికగా జరుగుతాయి. రెండు గ్రూపుల్లో మొదటి స్థానంలో ఉన్న రెండు జట్లు సెమీఫైనల్స్ కి అర్హత సంపాదిస్తాయి అన్ని జట్లు కూడా సూపర్ ఎయిట్ దశలో మ్యాచ్లు ఆడి వాటిల్లో కనీసం రెండు విజయాలు సాధించవలసి ఉంటుంది సెమీఫైనల్ పద్ధతిలో జరుగుతుంది. జూన్ 29వ తేదీన బర్బడాస్లో ఫైనల్ జరుగుతుంది.**(NSD)**

**CM:** Chief Minister Revanth Reddy laid foundation stone for Advanced Technology Centres (ATCs) at the Industrial Training Institute (ITI) at Mallepally in Hyderabad this afternoon. The centres will train youth to meet the needs of modern industries. Speaking at the event, Chief Minister said his government aims to provide employment and job opportunities to the unemployed. He lamented that government ITIs in the State have become ineffective due to outdated curricula and added skills taught in ITIs are 40-50 years old and are no longer useful to students. He said only technical skills can secure employment and improve living standards and to address this issue, the government is converting 65 ITIs into ATCs with an investment of 2,324 crore rupees in collaboration with Tata Technologies Limited.

**MANN KI BAAT:** Prime Minister Narendra Modi has invited people to share ideas and suggestions for his Mann ki Baat programme on Akashwani which will be broadcast on the 30th of this month. In a social media post, Modi has called upon everybody to write on the MyGov Open Forum, NaMo App or record messages through the toll free number 1800-11-7800. All suggestions for the upcoming episode will be accepted till the 28th of this month. It will be the 111th episode of the monthly radio programme and the first to be aired after Modi's re-election as the Prime Minister for the third consecutive term.

**PM LETTER:** Prime Minister Narendra Modi has urged gram panchayat heads to make holistic health a people-led movement by spreading awareness about yoga and millets. In a letter to Gram Pradhans, Prime Minister said organising Yoga based programmes in Panchayat premises, schools, Anganwadis, Community Health centres and other such places would serve as a catalyst to inspire people, particularly youth, to embrace sustainable and stress free lifestyle. Extending greetings to all residents of village panchayats for 10th International Yoga Day, Modi highlighted this celebration as a testament to global impact of yoga and its positive influence on people's lives. He emphasised that this year's theme, Yoga for Self and Society will further bolster government's efforts to build a healthy nation. He noted that just as Yoga is essential for body and mind, superfoods such as millets, also known as Shree Anna, promote good health through nutrition.